జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 26 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 5

## రామయ్యను దర్శించుకున్న ఏపీ హైకోర్టు జడ్జి, డీఐజీ



**భద్రాచలం, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి ):** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారిని ఏపీ హైకోర్టుజడ్జి ఎన్.హరినాథ్, డీఐజీగోపీ నాథ్‌లు వేర్వేరుగా బుధవారం దర్శించుకున్నారు. తొలుత వారికి ఆలయ అర్చకులు, ఉద్యోగులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని గర్భగుడిలో స్వామివారికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. అనంతరం ఆలయంలోని ఉప ఆలయాలు శ్రీలక్ష్మీతాయారు అమ్మవారు, శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ విశిష్టతను అర్చకులు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఉద్యోగులు, భద్రాచలం జడ్జి శివనాయక్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.







# ఇటుక బట్టీల... అక్రమ సామ్రాజ్యం..

- చెరువు, రిజర్వ్ ఫారెస్ట్ నడుమ ఇటుకల తయారీ
- ఫారెస్ట్ ట్రెంచ్ ను మూసివేసి రహదారి ఏర్పాటు
- విద్యుత్ చౌర్యానికై ప్రత్యేకంగా స్తంభాలు ఏర్పాటు
- వేల యూనిట్ల విద్యుత్ అక్రమ వినియోగం
- టన్నులకొద్దీ మట్టి, కలప నిల్వలు
- ఫారెస్ట్, చెరువుల నుండి అక్రమ రవాణా
- 11 ఏళ్లలోపు చిన్నారులతో ఇటుకల తయారీ
- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు
- రెవెన్యూ, ఫారెస్ట్, విద్యుత్ అధికారుల తీరుపై అనుమానాలు

చెరువును కబ్జా చేసి.. రిజర్వ్ ఫారెస్ట్ వనరులను వాడుకుంటూ.. వలస కూలీల శ్రమదోపిడి చేస్తూ.. విచ్చలవిడి విద్యుత్ చౌర్యంతో ఇటుక బట్టీల యజమానులు ఓ అక్రమ సామ్రాజ్యాన్నే నెలకొల్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని లక్ష్మీదేవి పల్లి మండలం అనిశెట్టిపల్లి గ్రామా శివారులో ఉన్న ఈ ఇటుక బట్టిలను చూస్తే ఎవరైనా అవాక్కవ్వాల్సిందే. టన్నుల కొద్ది మట్టి, కర్రల నిల్వలు, వేల కొద్దీ యూనిట్ల విద్యుత్ చౌర్యం, పదుల సంఖ్యలో కూలీలు (కొందరు బాల కార్మికు) లతో కలిపి నిర్వహిస్తున్న ఈ అక్రమ కార్యకలాపాలని వీక్షిస్తే మతి భ్రమించిపోవాల్సిందే.

◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

## ఘనంగా ముక్కోటి అధ్యయనోత్సవాలు

–31 నుంచి జనవరి 8 వరకు దశావతరాల్లో రామయ్య భక్తులకు దర్శనం

–విలేకరుల సమావేశంలో ఆలయ ఈవో రమాదేవి



**భద్రాచలం, డిసెంబర్ 25, (ప్రజాజ్యోతి ):** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఘనంగా జరుపుతున్నట్లు ఆలయ ఈవో రమాదేవి తెలిపారు. బుధవారం దేవస్థానంలో ఆమె విలేకరుల

మిగతా 2 లో...

## కుల సంఘమా..! తీరు మారదా..?

2లో...

## సిపిఐ నేత ఏపూరి బ్రహ్మం మృతి

3లో...

## కాంట్రాక్టు ఉపాధ్యాయుల వినూత్న నిరసన

– శిబిరం వద్ద వంటావార్పు... క్రిస్మస్ వేడుకలు



**భద్రాచలం, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి )** తమ న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఐటీడీఏ ఎదుట ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు ఉపాధ్యాయులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆరో రోజుకు చేయుకుంది . బుధవారం వినూత్నంగా ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు ఉపాధ్యాయు వంటావార్పు నిర్వహించి సమ్మె శిబిరంలో క్రిస్మస్ వేడుకలు చేస్తూ

మిగతా 2 లో...

## కుల సంఘమా..!
# తీరు మారదా..?

**కొత్తగూడెం (సింగరేణి), డిసెంబర్ 25, (ప్రజాజ్యోతి):**

కుల సంఘాల పేరిట చలామణి అవుతున్న కొందరు నాయకులు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. తమకు సంబంధం లేని విషయాలలో తలదూర్చుతూ.. అభాసుపాలు అవుతున్నారు. ప్రతి చిన్న విషయాన్ని కులానికి పులుముతూ.. ఇతరులను ఇబ్బందికి గురి చేస్తున్నారు. సింగరేణి పరిధిలోని కొత్తగూడెం ఏరియాకు సంబంధించిన అంశం దీనికి ఓ ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తుంది. ఏరియాలో ప్రవేట్ సెక్యూరిటీ గార్డ్ సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న ఓ ఉద్యోగి .. సామాజిక మాధ్యమాలలో వచ్చిన ఒక కల్పిత సమాచారాన్ని ఇతర వాట్సాప్ గ్రూప్ లలో షేర్ చేశారు. అయితే ఈ అంశాన్ని కొందరు కుల సంఘ నాయకులు తప్పుగా చిత్రీకరించి ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. ప్రతి అంశాన్ని మనోభావాలకు అంటకట్టి అర్ధరహిత ఉపన్యాసాలు చేస్తున్నారు. అసలు అతను పోస్ట్ చేసిన అంశము చాలా సర్వసాధారణమైనదే.. కానీ కుల సంఘ నాయకులుగా చలామణి అవుతున్న కొందరు దీనిపై ఎందుకు ఆసక్తి చూపుతున్నారో ఎవరికి తెలియడం లేదు. ఉద్దేశపూర్వకమైన కొన్ని అంశాలను బేరీజు వేసుకొని ఈ చర్యలకు పాల్పడుతున్నట్టు పలువురు ఆరోపిస్తున్నారు. అందులోనూ ఉన్నత స్థాయి అధికారుల లబ్ధి పొందేందుకు కూడా కొందరు నాయకులు ఇలా హడావుడి చేస్తున్నారన్న ప్రచారం సైతం జోరుగా నడుస్తోంది. ఇప్పటికే సింగరేణి సంబంధిత అంశాలలో ఇతరుల జోక్యం పెరిగిందని అధికారులు తలలు పట్టుకుంటున్నారు. దీనికి తోడు ఇలాంటి ఫిర్యాదులు వారికి మరింత సమయ భారం కూడా అవుతుంది. ఇకనైనా ఇలాంటి అంశాలపై సంస్థ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని ఉద్యోగుల నుండి డిమాండ్లు సైతం వెలువెత్తుతున్నాయి. అయితే నిజమైన సమస్యలు, హక్కుల కోసం కాకుండా.. ఇలాంటి ఉద్దేశపూర్వకమైన సంఘటనలు పునరావృతం అయ్యేకొద్దీ సంస్థలో కుల సంఘాల బాధ్యతలకు గండం కూడా వాటిల్లే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా కొందరు కుల సంఘాల నాయకులు తీరు మార్చుకొని.. బాధ్యతయుతమైన సమస్యలపై పోరాడి భావి భారత పౌరులకు ఆదర్శంగా నిలవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## కాంట్రాక్టు ఉపాధ్యాయుల వినూత్న నిరసన





(మొదటి పేజీ తరువాయి...)

నిరసన తెలిపారు. తొలుత వంటావార్పులో భాగంగా ఆశ్రమ పాఠశాలల మహిళా ఉపాధ్యాయులు కూరగాయలు తరిగి వంట చేసి అనంతరం శిబిరంలో అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఆ తర్వాత క్రిస్మస్ పర్వదినం కావడంతో కేకు ను కట్ చేసి శిబిరం వద్దే పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమశాఖ (టీడబ్ల్యుటీయూ) జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవికుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఇన్చార్జ్ రాజేష్, మహిళా అధ్యక్షులు పాంచాలి కమల, జిల్లా సీనియర్ నాయకులు వీరన్న, రవి, బాబూరావు, సురేష్, హరీరామ్, రాందాస్, నిర్మల, సునీత, వెంకటరమణ, రాము, బుచ్చయ్య, లక్ష్మణ్, నర్సింహారావు, నాగేశ్వరరావు, కృష్ణమూర్తి, రమేష్, జోహార్, బాబుసింగ్, నరేష్, జ్యోతి, సుజాత, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీల... అక్రమ సామ్రాజ్యం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 25, (ప్రజాజ్యోతి)**

ఏ ఒక్క అధికారిక అనుమతులు లేకున్నా, నిబంధనలకు విరుద్ధంగా ఇంతటి సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేశారంటే సంబంధిత అధికారుల పర్యవేక్షణ పైకానికి మోకరిల్లిందా అన్నట్టే ఉంది. గత దశాబ్ద కాలంగా ఇక్కడ అక్రమ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న.. ఫారెస్ట్, రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్ తో పాటు సంబంధిత శాఖ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. లక్ష్మీదేవి పల్లి మండలం అనిశెట్టిపల్లి గ్రామ శివారులో ఉన్న వడ్డే పుల్లయ్య చెరువుశికాన్ని పూడ్చి వీరభద్రం, వెంకటనారాయణ అనే వ్యక్తులు ఇటుకలు తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ ప్రాంతం పూర్తిగా ఏజెన్సీలో ఉన్న గిరిజనేతరులు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. అయితే ఈ తయారీ కేంద్రాలకి ఎటువంటి అనుమతులు తీసుకోకపోగా.. విచ్చలవిడిగా నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములకై వినియోగిస్తే నాలా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ప్రధానంగా ఈ వ్యాపారానికి కాలుష్య నియంత్రణ, భూగర్భ జల వనరులు, పంచాయతీలు, కార్మిక శాఖ, విద్యుత్ శాఖ అనుమతులు తప్పనిసరి. కానీ ఏ ఒక్క అనుమతులు నిర్వాహకులకు లేవు. దీనికి తోడు వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కుతూ పక్కనే ఉన్న చెరువు నుండి మట్టి, నీళ్లు తోడేసుకుంటున్నారు. వాగులు, ప్రభుత్వ స్థలాలు, అటవీభూములనుంచి ఇటుకలకు అవసరమైన మట్టిని సేకరిస్తున్నారు. దీనిపై ప్రభుత్వానికి ఎలాంటి రాయాల్టీలు చెల్లించకుండా అంతా తమ జేబులోకే ఈ ప్రబుద్ధులు మళ్లించుకుంటున్నారు. కనీస వేతన చట్టం తో మాకేం పని అంటూ ఉదాసీనతగా వ్యవహరిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారు.

**ప్రజాజ్యోతి పరిశీలన లోని అంశాలు :**

★ అంబ సత్రం భూముల పేరిట ఈ స్థలం లో చలామణి అవుతున్నరు.
★ సుమారు 15 ఎకరాలలో ఈ ఇటుక బట్టీల నిర్వహణ జరుగుతుంది.
★ కానీ అందులో పక్కనే ఉన్న వడ్డే పుల్లయ్య చెరువులో కొంత భాగాన్ని చదును చేసి కార్యకలాపాలు చేపట్టారు.
★ చేరువుపై పంట పొలాల సౌకర్యానికి ఏర్పాటుచేసిన చెక్ డ్యాంలో పూర్తిగా మట్టిని నింపారు.
★ ఈ స్థలానికి పక్కనే అనుకొని ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ వనరులను యధేచ్ఛగా వాడుకుంటున్నారు.
★ రిజర్వ్ ఫారెస్ట్ చుట్టూ అధికారులు ఏర్పాటు చేసిన ట్రెంచ్ ను మూసివేసారు.
★ అక్కడనుండి ఫారెస్ట్ లోనే ఓ అంతర్గత రహదారిని ఏర్పాటు చేశారు.
★ ఈ రహదారి ఇటుక బట్టీల నుండి ఇల్లందు, పాల్వంచ ప్రధాన రహదారికి కలుస్తుంది.
★ అటవీ లోనే కొంత స్థలాన్ని చదును చేసి కూలీలకు కావలసిన కొన్ని కూరగాయ (మిర్చి, వంకాయ)లను పండిస్తున్నారు.
★ వీటితో పాటు ప్రత్యేకంగా కరెంటు స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ చౌర్యనికి శ్రీకారం చుట్టారు.
★ దీంతో సుమారు ఒక సంవత్సర కాలంలో కొన్ని వేల యూనిట్ల వినియోగం జరుగుతోంది.
★ వెయ్యి ఇటుకలు తయారు చేసినందుకు రూ. 600 వందలు మాత్రమే చెల్లించి వలస కూలీల శ్రమను దోపిడీ చేస్తున్నారు.
★ ఇద్దరూ వ్యక్తులు కలిసి ఒక రోజంతా పనిచేస్తేనే ఈ వెయ్యి ఇటుకలు అతి కష్టంగా పూర్తి అవుతుందని అక్కడి కూలీలు పేర్కొన్నారు.
★ దీనికి తోడు 11 యేళ్ళ లోపు పిల్లలు సుమారు 15 మంది ఇక్కడే ఉంటూ కూలి పని చేసుకుంటున్నారు.
★ టన్నుల కొద్దీ అక్రమ మట్టి , కలపను నిల్వలు ఉన్నాయి.
★ ఇవన్నీ అనధికారికంగా ఫారెస్ట్, చెరువుల నుండి అక్రమ రవాణా చేసినవే.
★ వీటి తాలూకుఆనవాళ్లు పరిసర ప్రాంతాలలో కనిపిస్తూ ఉంటాయి.

జిల్లా కేంద్రానికి ఆనుకొని ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో ఇంత వైభోవేతంగా అక్రమ కార్యకలాపాలు జరుగుతున్న సంబంధిత అధికారులు ఏం తెలియనట్టు వ్యవహరిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఈ అక్రమార్కులు లక్షల రూపాయలు దండుకుంటున్నా.. చర్యలు తీసుకోవలసిన సంబంధిత అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. అయితే కొందరి అధికారుల కనుసన్నల్లోనే ఈ తతంగం అంతా నడుస్తుందని పరిసరప్రాంతాల వారు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా ఫారెస్ట్, విద్యుత్, రెవిన్యూ అధికారులు వీరి వద్ద నుండి నెలవారి మామూళ్ళు తీసుకుంటారని ప్రచారం సైతం నడుస్తోంది. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు సాగిస్తున్న ఈ అక్రమ వ్యాపార కార్యకలాపాల పైన ఉన్నతస్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా ముక్కోటి అధ్యయనోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి...)

సమావేశంలో మాట్లాడారు. ఈనెల 31 నుంచి జనవరి 20వ తేదీవరకు వైకుంఠ అధ్యయనోత్సవాలు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నామని, ప్రధాన పండుగల్లో శ్రీరామనవమి, ముక్కోటి ఒకటి అని, ఈ ముక్కోటి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఈసారి ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అధ్యయనోత్సవాల్లో భాగంగా ఈనెల 31 నుంచి జనవరి 8వ తేదీవరకు శ్రీసీతారామచంద్రస్వామి వారు దశావతారాల్లో భక్తులకు దర్శనమిస్తారన్నారు. ఈ వైకుంఠ అధ్యయనోత్సవాలతో పాటు ప్రతి రోజూ మిథిలా స్టేడియంలో సాంస్కృతిక కార్యక్రమాలు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే కళాకారులతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ముక్కోటి వేడుకల్లో ప్రధానంగా తెప్పోత్సవం జనవరి 9న జరుగుతుందని, తెప్పోత్సవాన్ని ఈసారి పండుగలా చేయడం జరుగుతుందని, తెప్పోత్సవానికి, వైకుంఠ ద్వారదర్శనానికి భక్తులు వేలాదిగా తరలిరానుండటంతో పాటు వీఐపీలు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉండటంతో ఏర్పాట్లను అంతే ఘనంగా చేయడం జరుగుతుందన్నారు. సాయంత్రం 5 నుంచి 6 గంటల సమయంలో ఐదు రౌండ్లలో హంస వాహనంలో రామయ్యను నదీవిహారం చేయించడం జరుగుతుందని, ఆ సమయంలో పెద్ద ఎత్తున బాణసంచా చాల్చారని తెలిపారు. వైకుంఠద్వారదర్శనం రాత్రి 12 నుంచి తెల్లవారుజామున 5 నుంచి 6 గంటల సమయం వరకు రెవెన్యూ శాఖ సమక్షంలో వైభవంగా జరుగుతుందన్నారు. ఇప్పటికే భక్తులకు ఆన్లైన్ ద్వారా భక్తులకు టిక్కెట్లను 11వ తేదీ నుంచే అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ముక్కోటి ఏర్పాట్లకు సంబంధించి అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ముందుకు సాగుతూ ముక్కోటి అధ్యయనోత్సవాలు ఘనంగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఈవో తెలిపారు. ముక్కోటికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవస్థానం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆలయ ఏఈవో భవానీకృష్ణ, ఆలయ ప్రధాన అర్చకులు అమరవాది విజయ రాఘవన్, ఈఈ రవీందర్ పాల్గొన్నారు.

## నేడు జిల్లా కేంద్రంలో సిపిఐ వసంతోత్సవ ప్రదర్శన

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా



**లక్ష్మీదేవిపల్లి / డిసెంబర్ 25, (ప్రజాజ్యోతి) :**

భారత కమ్యూనిస్టు పార్టీ వందో ఏట అడుగెడుతున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా గురువారం అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా తెలిపారు. బుధవారం శేషగిరిభవన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ శత వసంతోత్సవాలను ప్రారంభిస్తూ జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శన కూలి లైన్ సూర్యోదయ పాఠశాల నుంచి ప్రారంభమై ఎంజి రోడ్డు, రైల్వే స్టేషన్ సెంటర్, బస్టాండ్ సెంటర్ మీదుగా పోస్టాఫీసు సెంటరుకు కొనసాగుతుందని, శత వసంతాల్లోకి అడుగుపెడుతున్న సందర్భంగా వంద మంది రెడ్ షర్ట్ వాలింటర్స్ పార్టీ జెండాలతో కవాతు నిర్వహిస్తారని తెలిపారు. పోస్టాఫీసు సెంటరులో జెండావిష్కరించిన అనంతరం సభ నిర్వహిస్తామని తెలిపారు. ఐదు నియోజకవర్గ కేంద్రాల్లో నియోజకవర్గ స్థాయి శత వసంతోత్సవాల బహిరంగ సభలు నిర్వహించబోతున్నామని తెలిపారు. కొత్తగూడెం టౌన్, చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి మండలాలకు చెందిన పార్టీ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు ఈ ప్రదర్శనలో పాల్గొంటారని సాబీర్ తెలిపారు.

## పీవీకే 5 గని సివిల్ సమస్యలపై ఎస్ఈ ని కలసిన ఐఎన్ టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్

**కొత్తగూడెం సింగరేణి / డిసెంబర్ 25, (ప్రజాజ్యోతి)**



పీవీకే 5మైన్ లో పెండింగ్ లో వున్న సివిల్ సమస్యలపై ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో పీవీకే 5ఐ ఎన్ టీయుసి నాయకులు సివిల్ డిపార్ట్మెంట్ ఎస్ ఈ అచ్చుతరామయ్య ను కలిసి సమస్యలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1.బాత్రూం వద్ద స్నానాల కొరకు వాటర్ ట్యాంక్ లకు కనెక్షన్ ను వెంటనే ఇప్పించాలి. 2.బైక్ షెడ్ ను నిర్మించాలి. 3.ఇంటర్నల్ రోడ్స్ మైన్ మెయిన్ గేట్ నుండి కాంటీన్ వరకు వేయించాలి. 4.టెక్నీషియన్ రూమ్ ల వద్ద కొత్తగా నిర్మించిన టాయిలెట్స్ వెంటనే వినియోగంలోనికి తీసుకురావాలి. 5.కేజీ షెడ్ ప్రక్కన వున్న షెడ్ పై రేకులు వేయించాలి. పై సమస్యలపై వెంటనే స్పందించిన ఇంజనీర్ త్వరగా పరిస్కారం చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇంజనీర్ ను కలసిన ఐఎన్టీయుసి నాయకులు పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ వల్లలా సంబమూర్తి, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ బాలు, ఏరియా ఆర్గనైజయింగ్ సెక్రటరీ వై. శంకర్, పిట్ కమిటీ నాయకులు సిల్ వెరీ. రామస్వామి, నడిగొట్టు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సన్మార్గంలో నడిచేందుకు యేసు బోధనలు దోహదపడతాయి

### ఆర్.సి.యం క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య





**టేకులపల్లి, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి:**

సులానగర్ లోనీ ఆర్.సి.యం చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో క్రైస్తవ బోధకులకు, సోదరీ, సోదరీమణులకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్మార్గంలో నడిచేందుకు యేసు బోధనలు దోహదపడతాయినీ వారు అన్నారు. క్షమాగుణం, శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవన గమనం నేటికీ అందరికి అచ్చనిరయాణమని అన్నారు. దాతృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని ఆయన పేర్కొన్నారు. తద్వారా, మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారన్నారు. దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం, త్యాగాలకు జీసస్ బాటలు వేశారని కోరం కనకయ్య అన్నారు. పండగలు, వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు కోరం సురేందర్, మండల వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్, కాలే ప్రసాద్ రావు, భూక్య శివలాల్, రాసమల్ల నరసయ్య, ఈది గణేష్, ఉండేటి బసవయ్య, అంతోటి నాగేశ్వరరావు, ఉండేటి ఇర్మియ, కర్లపూడి సునీల్, ఉండేటి చెన్నయ్య, చింతమల్ల వీరస్వామి, బల్లెం సురేష్, బల్లెం బిక్షం, చర్చి సంఘ పెద్దలు, యువత యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు న్యూ డెమోక్రసీ పార్టీ విలీన సభ పోస్టర్ ఆవిష్కరణ

### విలిన సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కోరారు



**టేకులపల్లి, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి:**

టేకులపల్లి మండల కేంద్రంలోని కాచనపల్లి అమరవీరుల స్థూపం వద్ద రెండు న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభ పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం రెండు సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ) పార్టీల విలిగిన సభ హైదరాబాదులోని సుందర విజ్ఞాన భవన్ లో నిర్వహిస్తున్నట్లు సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జ తెలిపారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనీ వివిధ ఎంఎల్ పార్టీ గ్రూపులు ఏకతాటి మీదికి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రాష్ట్రంలో, దేశంలో ప్రజల మధ్య చీలిక తీసుకువచ్చి ప్రజా ప్రజాస్వామ్య హక్కులను హరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సంఘటిత ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. ఇప్పటికే సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్రంలో నీ దేశంలోని వివిధ ఎం.ఎల్ గ్రూపులు గా ఉన్న ఎంఎల్ పార్టీలతో చర్చలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కలిసి వచ్చే పార్టీలను కలుపుకుంటూ కలిసి రానీ భావ సారూప్యత గల పార్టీలతో ఐక్య కార్యచరణ కొనసాగించాలని తద్వారా భవిష్యత్తులో ఐక్యం కావాల్సిన అవసరం ఉందని సి.పి.ఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భావిస్తుందని వారు అన్నారు. వివిధ ఎంఎల్ పార్టీ గ్రూపులుగా విడివడి పని చేయడం మూలాన ప్రజలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని ప్రజా ఉద్యమాలకు కూడా ఇది నష్టదాయకమని వారు అన్నారు. రాబోయే కాలంలో వివిధ విప్లవ గ్రూపులతో కొనసాగుతున్న ఎం. ఎల్ పార్టీలు ఐక్యమై ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈనెల 28వ తేదీనా జరుగు రెండు పార్టీల విలీన సభకు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొనీ విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నోముల భానుచందర్ ఏఐకేఎంఎస్ ఎంఎస్ జిల్లా నాయకులు గుగులోత్ రామ్చందర్, బానోతు వెంకట్రాం, ధరావత్ వెంకన్న, బోడ మంచా, భూక్య నర్సింగ్, మాజీ సర్పంచ్ భూక్య కిర్య, బిచ్చ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ యేసుక్రీస్తు దీవెనలు ఉండాలి



**ఇల్లందు, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి:**

ప్రజలందరికీ యేసుక్రీస్తు దీవెనలు ఉండాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. బుధవారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని పలు చర్చిలలో ఎమ్మెల్యే ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. ప్రపంచంలోనే అత్యధికమంది ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ జరుపుకునే క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. అనంతరం ఫాదర్లు ఆయనకు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, నాయకులు ఉల్లింగ సతీష్, పాయం కృష్ణప్రసాద్, దళిత రత్న మేకల శ్యామ్ మాదిగ, ఆఫిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ హైకోర్టు న్యాయమూర్తిని సన్మానించిన కోట దేవదానం



**భద్రాచలం, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):**

భద్రాచల రామయ్య ను దర్శించుకునేందుకు భద్రాచలం వచ్చిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జస్టిస్ హరినాథ్ ను భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోటా దేవదానం ఆధ్వర్యంలో బుధవారం భద్రాచలం కాకతీయ గ్రాండ్ నందు పుష్పగుచ్చం, శాలువా తో సన్మానం చేసి భద్రాచలం బార్ అసోసియేషన్ తరపున వినతి పత్రం అందజేశారు . విలీన మండలాలు అయిన ఎటపాక, కూనవరం, విఆర్ పురం, చింతూరు పరిధిలో ఉన్న ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ రంపచోడవరంలో ఈ విలీన మండలాలు ఉన్న ఐదు పోలీస్ స్టేషన్స్ లో 1000 కు పైగా పెండింగ్ కేసులు ఉన్నాయని . అదేవిధంగా ఈ విలీనం మండలాలు నుండి ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ రంపచోడవరం కోర్టుకి 150 కిలోమీటర్స్ దూరం ఉండడం వలన ఫారెస్ట్ కేసులు, బెల్ అప్లికేషన్స్ మొదలైనవి దూరం అవుతున్న తరుణంలో ఈ నాలుగు మండలాలకు సబ్ డివిజన్ గా చింతూరు ఉండటంవల్ల ఎడిషనల్ కోర్టు నిర్మాణం చేయాలని వినతిపత్రం అందజేశారు. ఇందులో సీనియర్ అడ్వకేట్ కొడాలి శ్రీనివాస్, పోకల మోహన్ కృష్ణ, ఆదివాసి అసోసియేషన్ అధ్యక్షుడు చీమల నర్సింహారావు, సున్నా రమేష్, జూనియర్ అడ్వకేట్స్ బూరం రామకృష్ణ , వలవల సురేష్ కుమార్, అంజలిలు పాల్గొన్నారు.

# సిపిఐ నేత ఏపూరి బ్రహ్మం మృతి

### -నివాళులర్పించిన కోరం, కూనంనేని

### -పాడే మోసిన కూనంనేని



**ఇల్లందు, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి:**

సిపిఐ నాయకులు, రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఏపూరి బ్రహ్మం (68) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం అయన స్వగృహమైన ఇల్లందులో మృతిచెందారు. ఏపూరి బ్రహ్మం మృతి వార్త తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శ రాజ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పశ్య పద్మ, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావులు సిపిఐ కార్యాలయం విఠల్ రావు భవన్ లో మృతదేహనికి నివాళులర్పించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గంలో బలమైన నాయకున్ని కోల్పోయామని, అయన మృతి, ప్రజా, రైతు ఉద్యమాలకు తీరని లోటన్నారు. బ్రహ్మం ఆశయాల సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అదేవిదంగా ఏపూరి బ్రహ్మం అంతమ యాత్రలో పాల్గొని పాడే మోసారు. ఈ కార్యక్రమం లో సిపిఐ రాష్ట్ర సంఘ సభ్యులు కె. సారయ్య, మిర్యాల రంగయ్య, బ్రాంచ్ సెక్రెటరీ యండి. నజీర్ అహ్మద్, పట్టణ, మండల కార్యదర్శులు బంధం నాగయ్య, ఉడత ఐలయ్య, కౌన్సిలర్ రవీందర్, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే హనుమంత రావు, వివిధ రాజకీయ నేతలు, సిపిఐ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# వర్ధంతికి హాజరైన ఎమ్మెల్యే దంపతులు



**ఇల్లందు, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి:**

మాజీ ఎస్బిఐ బ్యాంక్ ఉద్యోగి బోషాల రమేష్ ప్రధమ వర్ధంతి బుధవారం కుటుంబ సభ్యులు నిర్వహించగా ఎమ్మెల్యే కోరం కనకయ్య, కోరం లక్ష్మి దంపతులు హాజరై ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, నాయకులు మడుగు సాంబమూర్తి, బొల్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, యండి. జాఫర్, సుదర్శన్ కోరి, జీవి. భద్రం, యండి. యాకుబ్, కమల్ కోరి, టియంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి, దళితరత్న మేకల శ్యామ్ మాదిగ, టియంఆర్పిఎస్ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు బొశాల దుర్గారావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఏపూరి బ్రహ్మంకు నివాళులు అర్పించిన - బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే



**టేకులపల్లి, ప్రజాజ్యోతి:**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు ఏపూరి బ్రహ్మం మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇల్లందు సిపిఐ ఆఫీస్ కి వెళ్లి ఏపూరి బ్రహ్మం భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందించారు. బేతంపూడి సొసైటీ డైరెక్టర్ జిల్లా నాయకుడు లక్కినేని సురేందర్, టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మెర వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి. బోడ బాలు నాయక్, బానోత్ నాగేందర్, బానోత్ శ్రీను నాయక్, రాజేష్, కార్తీక్ మంజు నాయక్, పాల్గొన్నారు

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



ఇల్లందు, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి:

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని పలు చర్చిలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని కోర్టు ఏరియాలో గల సిఎస్ఐ, హెబ్రోన్ ప్రార్థన మందిరం, జెకె కాలనీలో గల సిఎస్ఐ చర్చిలలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రార్థన నిర్వహించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ డానియల్ స్వగృహంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు హాజరయ్యారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, మాజీ మున్సిపల్ చైర్మన్ అనసూయ, ఐఎన్టియుసి నేతలు జె. వెంకటేశ్వర్లు, మహబూబ్, యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్, నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, పింగళి నరేష్, సుదర్శన్ కోరి, గోపగాని రాజు, వార్డు కౌన్సిలర్లు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సన్మార్గంలో నడిచేందుకు యేసు బోధనలు దోహదపడతాయి



ఇల్లందు, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి:

సన్మార్గంలో నడిచేందుకు యేసు బోధనలు దోహదపడతాయని సిహెచ్పి ఇంచార్జ్, డివైజీఎం క్రిస్టఫర్ అన్నారు. బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సిహెచ్పి లో కేక్ ను కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షమగుణం, శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవన గమనం నేటికీ అందరికి అచ్చనిరయాణమన్నారు. దాతృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని పేర్కొన్నారు. మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారన్నారు. దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం, త్యాగాలకు జీసస్ బాటలు వేశారని కోరారు. పండగలు, వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఈ (ఇ అండ్ ఎం) బొడ నాగేశ్వరరావు, గుర్తింపు సంఘ బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘ సెంట్రల్ నాయకుడు మహబూబ్, కార్మికులు దాట్ల శ్రీకాంత్, అజ్మీరా కిషోర్, మని రవీంద్ర, నూనె శ్రీనివాస్, మనోజ్ కుమార్, రవిందర్ నాయక్, మహేష్, ముకేష్ పాసి, వజ్రాల అప్పిరెడ్డి, మోషీన్, శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్, నరేష్, సమ్మయ్య, విజయ్ శ్రీనివాస్, హేమంత్ కుమార్, మేగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్న వితరణ కార్యక్రమానికి హాజరైన - కోరం సురేందర్

టేకులపల్లి, ప్రజాజ్యోతి:



మండలంలోని ప్రేగళ్లపాడు గ్రామంలో శ్రీ అ ంజ నేయ స్వామి ఆలయం నందు ప్రతిష్ఠ చేసి నేటికీ సంవత్సరం అయినందున్నా ఆలయం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నవితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నవితరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నాయకుల కోరం సురేందర్ పాల్గొని ప్రారంభించారు. మాజీ సర్పంచ్ కోరం ఉమా, మండల నాయకులు ఈది గణేష్, రెడ్యా నాయక్ ,పోశాలు, బోస్ సర్దార్, తులసి రాం, మచ్చా సుధాకర్, అంతోటి జానకిరములు, దాసరి గురుస్వామి, దాసరి గురువయ్య, కుమ్మరి సామేలు, సాయి, లవ కుమార్, రేఖ శివాజీ, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# సన్మార్గంలో నడిచేందుకు యేసు బోధనలు దోహదపడతాయి

**– ఆర్.సి.యం, ఎల్ జి ఎం క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**



కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):

సన్మార్గంలో నడిచేందుకు యేసు బోధనలు దోహదపడతాయినీ కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు అన్నారు. పాల్వంచలోని ఆర్.సి. యం చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో క్రైస్తవ బోధకులకు, సోదరీ, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ..క్షమాగుణం, శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవన గమనం నేటికీ అందరికి అచ్చనిరయాణమని అన్నారు. దాతృ త్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని ఆయన పేర్కొన్నారు. తద్వారా, మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారన్నారు. దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం, త్యాగాలకు జీసస్ బాటలు వేశారని కూనంనేని అన్నారు. పండగలు, వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, చర్చ ఫాదర్లు పెవె స్సీఎల్, విజయ్ రావు క్రీస్తు బాబు అమృత రావు, సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, డీ సుధాకర్, నేరెళ్ల రమేష్, శనగారపు శ్రీనివాసరావు, అశోక్, ఆదినారాయణ పాల్గొన్నారు.

# సిఆర్టీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి: యస్ ఎఫ్ ఐ

**పెండింగ్ జీతాలను తక్షణమే విడుదల చేయాలి**

**యస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు యస్. భూపేందర్**

భద్రాచలం టౌన్, డిసెంబర్ 25(ప్రజాజ్యోతి )



అశ్రమ పాఠశాల సి ఆర్టీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పెండింగ్ ఉన్న జీతాలను తక్షణమే విడుదల చేయాలని భద్రాద్రి కొత్తగూడెం యస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు యస్.భూపేందర్ డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలోని ఐటిడిఏ ఆశ్రమ పాఠశాల సిఆర్టీ కాంట్రాక్ట్ టీచర్లు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న నిరవధిక సమ్మెకు ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సంపూర్ణ సంగిభావం తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ఆరు రోజులుగా ఆశ్రమ పాఠశాలల సిఆర్టీ ఉద్యోగులు నిర్వర్తిక సమ్మె యస్ ఎఫ్ ఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తయిన ఇంతవరకు విద్యాశాఖ మంత్రిని నియమించలేదని తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో పేద, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ముందుండే కాంట్రాక్ట్ టీచర్లకు గత ఆరు నెలల నుండి జీతాలు ఇవ్వకుండా అనేక ఇబ్బందులు పెడుతున్నారని తక్షణమే పెండింగ్ జీతాలు విడుదల చేయాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలో రాక ముందు హామీలు ఇచ్చి అధికారం వచ్చి గద్దెనెక్కిన తర్వాత హామీలను నెరవేర్చే దాంట్లో ముందు ఉండకుండా టీచర్లను ఇబ్బందులు పెడుతున్నారని, ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చట్టం చెబుతున్న చట్టాన్ని కూడా తుంగలో తొక్కుతూ, రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని అమలు చేయకుండా ఉద్యోగులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా 2,100 మంది కాంట్రాక్ట్ టీచర్స్ పనిచేస్తున్న వారి ఉద్యోగ భద్రత లేదని, జీతభత్యాలు ఏమాత్రం పట్టించుకోకుండా అరకురా జీతాలను కూడా నెలనెలా ఇవ్వకుండా నిర్లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాల సిఆర్టీ ఉద్యోగులు సమ్మె చేస్తున్నా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని, పాఠశాలలో చదువులు లేక ఉపాధ్యాయులు బోధన సిబ్బంది సమ్మెలో ఉంటే ఎలా చదువుకుంటారని విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని కొంతమంది ఉపాధ్యాయులను సర్దుబాటు చేసిన ఆశించిన మేరకు సిలబస్ పూర్తి కావడం లేదని పరీక్షల సమయం దగ్గర పడుతుండటంతో పరీక్షలు ఎలా రాయాలని ఆందోళనలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ ఉద్యోగులతో చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే సమస్యలు పరిష్కారం చేయకపోతే యస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాలోని విద్యార్థులందరినీ సమీకరించి ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఏసుక్రీస్తు బోధనలు సకల మానవాళికి మార్గదర్శకం



పాల్వంచ, డిసెంబర్25(ప్రజా జ్యోతి ):

ఏసుక్రీస్తు చేసిన బోధనలే ప్రపంచంలోని సకల మానవాళికి మార్గదర్శకమని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు, క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదరులకు కొత్వాల శుభాకాంక్షలు తెలిపారు, బుధవారం పాల్వంచ మండల పరిధిలోని అంబేద్కర్ నగర్ ఫాస్టర్ జాన్ విల్సన్ మెర్సీ సువార్త చర్చిలో క్రైస్తవులను కలుసుకొని శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా చర్చి ఫాస్టర్ దయాకర్ ఆధ్వర్యంలో కొత్వాల ను శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించారు, ఈ కార్యక్రమంలో శనగ నాగయ్య, వాడపల్లి సంజీవరావు, ప్రభాకర్, సుష్మ పాల్గొన్నారు, ఆర్ సీఎం చర్చి ఆధ్వర్యంలో పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస కాలనీలో గల చర్చిలో ఫాదర్ విజయరావు, సిస్టర్ మరియం ల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహింవచ్చారు. ఈ సందర్భంగా కొత్వాల ను శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించారు, సి ఎస్ ఐ చర్చి ఆధ్వర్యంలో కెటిపిస్ కాలనీలోని సి స్ ఐ చర్చిలో ఫాదర్ సేనం రాజు ఆధ్వర్యంలో జరిగిన ప్రార్థనల్లో కొత్వాల ఆశీర్వాదం పొందారు, ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఎన్ని కష్టాలు ఎదురైనా శాంతి మార్గంలోనే పయనించాలని క్రీస్తు బోధించారన్నారు, ప్రేమ, కరుణ, దయ వంటి విషయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అలవర్చుకోవాలన్నారు, ఏసు ప్రభువు దీవెనలు ప్రతి ఒక్కరికి లభించాలని కొత్వాల అన్నారు, ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, దారా చిరంజీవి, మహ్మద్ అబ్దుల్, అజిత్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థి సంఘ భద్రాద్రి జిల్లా అధ్యక్షులుగా లకావత్ మోహన్

చంద్రుగొండ డిసెంబర్25( ప్రజా జ్యోతి ):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులుగా చంద్రుగొండ మండలం వెంకటాయ తండా గ్రామానికి చెందిన లకావత్ మోహన్ నాయకులు గిరిజన విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మూడు బాలాజీ నాయక్ నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లకావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ బాధ్యతలు అప్పగించిన మూడు బాలాజీ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు.



# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు





**అశ్వారావుపేట, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి:**
పలు ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్న నేరస్తుడిని పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 9 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ కరుణాకర్ తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలిపారు. ఎస్సై యయతి రాజు తమ సిబ్బందితో కలిసి భద్రాచలం రోడ్డులోని హెచ్.పీ పెట్రోల్ బంక్ వద్ద వాహనాలను తనిఖీ చేయుచుండగా సరిపల్లి నరసింహా రాజు అను వ్యక్తి పోలీసులను చూసి పారిపోతుండగా పోలీస్ సిబ్బంది వెంబడించి పట్టుకొని విచారించగా తన పేరు సరిపల్లి నరసింహారాజు అని అశ్వారావుపేట దండ బత్తుల వీధిలో నివాసం ఉంటున్నానని వ్యక్తినని వ్యసనాలకు అలవాటు పడి ద్విచక్ర వాహనాలను దొంగిలించి అమ్ముకొని అట్టి డబ్బులను జల్సాలకు వాడుకుంటున్నానని ఒప్పుకున్నాడు. అతని గురించి పూర్తిగా విచారించేందుకు కస్టడీ కోరుతామన్నారు. నరసింహారాజు వద్ద నుండి 9 ద్విచక్ర వాహనాలను పంచుల సమక్షంలో స్వాధీన పరుచుకొని పంచనామా ముగించిన అనంతరం పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించనునట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించిన ఎస్ఐ యయాతి రాజు, హెడ్ కానిస్టేబుల్ పి నాగేంద్రరావు, కానిస్టేబుల్ వెంకట్ ను సిఐ కరుణాకర్ అభినందించారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### చర్చిలకు కేకులను అందజేసిన మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి



**ములకలపల్లి, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి:**
మండల వ్యాప్తం అన్ని చర్చిలలో పాస్టర్స్ పీలో షిప్ ఆధ్వర్యంలో బుధవారం క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చర్చిలలో జరిగిన క్రిస్మస్, వేడుకలు ప్రత్యేక పార్ధనలలో కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ రావులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ యేసు చూపిన నటువంటి మార్గం నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించవలెను అన్న సూక్తిని అందరూ పాటించి మండల ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. మండలంలో ఉన్నటువంటి 150 చర్చిలకు కేకులను అందజేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గాడి తిరుపతిరెడ్డి, సురభి రాజేష్, అశ్వరావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పాలకుర్తి సుమిత్, ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు గుంటూరు సాయిరాం యాదవ్, దుగ్గి సంపత్ పాల్గొన్నారు.

## నియామక పత్రాలు అందజేసిన జెవి





**ఇల్లందు, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి:**
సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ఇల్లందు బ్రాంచ్ కమిటీలో పలువురికి స్థానం కల్పించి బుధవారం ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు జె. వెంకటేశ్వర్లు నియామక ఉత్తర్వులను అందజేశారు. జెకె5 ఓసి వర్క్ మాన్ ఇన్స్పెక్టర్ గా కుడితి శ్రీనివాస్, బ్రాంచ్ సెక్రటరీ గా బొల్లెద్దుల ప్రభాకర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీగా కుమార్ సింగ్ బోలా, వర్క్ షాప్ సిఎస్పి స్టోర్స్ డిపార్ట్మెంటల్ లకు బ్రాంచ్ సెక్రటరీగా బండారి నాగేశ్వరరావులను నియమించడం జరిగింది. ఈ నియామకాలు ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డా. జి. సంజీవరెడ్డి నేతృత్వంలో ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, తెలంగాణ మినిమమ్ వేజెస్ కమిటీ చైర్మన్ బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆశీస్సులతో అందజేసినట్లు ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ జె. వెంకటేశ్వర్లు తెలిపారు. కార్మిక సమస్యల పరిష్కారానికి కార్మిక నాయకులందరితో కలిసి శాయశక్తుల కృషి చేస్తామని, కార్మిక సమస్యల పరిష్కారం, ఐఎన్టియుసి బలోపేతానికి కృషి చేయాలని కోరారు. పదోన్నతులు కల్పించి నియామక పత్రాలు ఇచ్చినందుకు పెద్దలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెకె5 ఓసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కంకిపాటి రామారావు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ మాధవ్, సేఫ్టీ కమిటీ మెంబర్ జీవి. సత్యనారాయణ, మైన్స్ కమిటీ మెంబర్ పాలెపు సత్యనారాయ, సిఈఆర్ క్లబ్ మెంబర్లు పెరుగు వెంకటేశ్వర్లు, ఫరీద్, షాకీర్, రాంబరోసి, వీరస్వామి, సాయి, బాల ప్రసాద్, హరికుమార్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి

**ములకలపల్లి, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి:**
మండల కేంద్రంలో ని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో బుధవారం బిజెపి మండల అధ్యక్షుడు గుగులోతు శంకర్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాన మంత్రి భారత రత్న శ్రీ స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి వెలుగు చూపిన వ్యక్తి మాజిప్రధాని స్వర్గీయ వాజ్ పేయి అని అన్నారు. ఆయన జయంతి సందర్భంగా డిసెంబర్ 25న యావత్ దేశం సుపరిపాలన దినోత్సవం జరుపుకుంటుందన్నారు. దేశంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిన మహా మేధావి, కార్య దక్షుడు, అనేక రంగాలలో దేశాన్ని ముందుకు తీసుకువెళ్లిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పూనేం నవీన్, కుమార్, పద్దం బుజ్జి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పాలకుర్తి ప్రసాద్, ఓబిసి మోర్చా అధ్యక్షుడు కోటూజు రాంబాబు, కార్యదర్శి పాయం నరసింహారావు, నారాయణ పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి ):**
భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల నిత్యకల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, అరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నిత్యకల్యాణంలో పాల్గొన్న దంపతులకు లకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. వైభవంగా సుదర్శన హోమం...భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలోని చిత్రకూట మండపంలో స్వామివారి ఉత్సవమూర్తులకు సుదర్శనహోమం వైభవంగా నిర్వహించారు. శాస్త్రోకంగా అర్చకులు స్వామివారికి హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఓలా స్కూటర్ షో రూమ్ ను ప్రారంభించిన- కొత్వాల





**పాల్వంచ, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి ):**
పాల్వంచలో ఓలా ఎలక్ట్రిక్ స్కూటర్ ను రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు ప్రారంభించారు, బుధవారం పాత పాల్వంచలో నూతనంగా ఏర్పాటు చేసిన షో రూమ్ ను ప్రారంభించిన అనంతరం కొత్వాల మాట్లాడుతూ కస్టమర్లకు సరసమైన ధరలకు, నాణ్యమైన సేవలతో స్కూటర్లు అందించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, షాప్ నిర్వాహకులు మర్రి షణ్ముఖ సాయి, మర్రి సాయి శివ, వెలదాండి శ్రీకాంత్, చింటు, నవీన్, సతీష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, మహ్మద్ అబ్దుల్, అజిత్, పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్ పాయి శతజయంతి

**చంద్రుగొండ, డిసెంబర్ 25( ప్రజా జ్యోతి ):**
భారత రత్న మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి శతజయంతి సందర్భంగా చంద్రుగొండ మండల కేంద్రంలో మండల బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భోగి కృష్ణయ్య మాట్లాడుతూ అజాతశత్రువు కవి రాజకీయ దురంధరుడు అటల్ బిహారీ వాజ్పాయ్ సేవలు తో పాటు ఆయన జీవిత చరిత్ర అందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ప్రోగ్రాం అను పరీక్షలు నిర్వహించి శత్రు దేశాలకు వణుకు పుట్టించిన ధైర్యశాలి అని గ్రామీణ సడక్ యోజన పేరుతో ప్రతి పల్లెకు రహదారుల సౌకర్యం కల్పించాలని స్వర్ణ చతుర్భుజి పేరుతో దేశం నలుమూలల జాతీయ రహదారుల విస్తరణ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన మోర్చా సభ్యులు భూక్యా కుమార్ నాయక్, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు నల్లమోతు రఘుపతిరావు ,గుగులోతు మోహన్ నాయక్ ,జిల్లా బీజేవైఎం నాయకులు మరకాల రవీందర్ రెడ్డి, నాయకులు కుక్కడపు రామారావు, గుగులోత్ శ్రీనివాస్ ,జంగా సత్యనారాయణ రెడ్డి, భూక్యా రాంపండు, విజయభాస్కర్ ,గుగులోతు రాంబాబు, కొడెం నాగేశ్వరావు ,రసపుత్ర వందనము తదితరులు పాల్గొన్నారు.

